# న్యాయ తీర్పు దినమునకు నీవు సిద్ధముగా ఉన్నావా?



పరిశుద్ధ గ్రంథము ఒక న్యాయ తీర్పును గురించి తెలియజేయుచున్నది. ఈ లోకములో జన్మించిన వారందరు మరణించాలి. హెబ్రీ 9 : 27 లో "మనుష్య లోక్కసారే మృతి పొందవలెను" అని ఉన్నది. మరణం అనే మాట యొక్క అర్థము ఏర్పడుట, మరణం రెండు విధములుగా ఉన్నది. మొదటిగా ఆత్మీయ మరణం, దాని వలన ఒకడు దేవుని నుండి వేర్పడును. ఆత్మీయ మరణానికి కారణం ఆజ్ఞ అతిక్రమము. (పాపం) రెండవదిగా శరీర మరణం అనగా శరీరం నుండి ఆత్మ వేర్పడుట. ఇది పాపము యొక్క ప్రభావము వలన వచ్చే శాపము (ఆది 3 : 19) మానవులందరు పాపులు కనుక మరణానికి (ఆత్మీయ మరియు శారీరిక) లోనయినారు. (రోమా 3 : 23, 6 : 23)

ఈ స్థితిలో ఉన్న వారందరు మరణాంతరము పునరుత్తానులు కావలెను. ఇది మనకు పరిచయం లేక పోవచ్చును.కాని పరిశుద్ధ గ్రంథము తెలియచేయుచున్న సత్యం. ఈ పునరుత్తానము న్యాయతీర్పు కోరుకున్నది. (హెబ్రి 9 : 27) గోప్ప వారేమి కొద్ది వారేమి మృతులైన వారందరూ తీర్పు లోనికి రావలెను. (ప్రక 20 : 12) (యోహా 5 : 28) మరణాంతరము న్యాయ తీర్పు లోనికి వెళ్ళు వారికి రెండు స్థలములు సిద్ధపర్చబడినవి. మొదటిది పరలోకము, రెండవది నరకం. పరలోకము నిత్య సంతోష సమృద్ధి స్థలము, అక్కడ అగ్ని ఆరదు, పురుగు చావదు. ఈ రెండు స్థలాలలో ఎక్కడికి వెళ్ళాలి

అనేది నువ్వే నిర్ణయించుకొనవలెను.

పాపము వలన వచ్చే జీతమైన మరణమును, మరణాంతరము జరిగే న్యాయతీర్పుకునూ సిద్ధముగా ఉన్న మానవుల నిస్సహాయకులమై యుండగా పాపము యొక్క భయంకర స్థితి నుండి రక్షించుటకు అత్యవసర పరిస్థితి యందు నీతిగల దేవుడు (క్రీస్తు) ఒక్కడే మన కొరకు ప్రతి నిధిగా బలియాయెను. ఆయన ఒక్కడే మనందరి పాపములను భరించెను. బైబిల్ ఈలాగు ప్రకటించుచున్నది. " దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారుడుగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతి వాడను నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను." యోహా 3: 16 మనమందరము గొర్రెలవలె త్రోవ తప్పి పోతిమి. మనలో ప్రతి వాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను. యెమోవా మనయందరి దోషమును అతని మీద మోపెను. (యెషయా 53:6) ' అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడిపరుచుచున్నాడు. ఎట్లనగా మనమింక పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను". (రోమా 5 : 8). తీర్పు అందరూ పొందవలెను అనేది నిజము కనుక అందరూ రక్షణ పొందాలి. క్రీస్తు ఒక్కడే రక్షణకు మార్గము.

పరలోకం వెళ్ళాలి అని మనుష్యుల యొక్క ఆశ ఈ

ఆశ నెరవేరుటకు గల ఏకైక మార్గము క్రీస్తు యేసునందున్న విశ్వాసము. "యేసు నేను మార్గమును. సత్యమును, జీవమును" నా ద్వారనే తప్ప ఎవడును తండ్రీ యొద్దకు (పరలోకం) రాడు" (యోహా 14 : 6) "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము అప్పుడు నీవును నీయింటి వారును రక్షణపొందుదురు" (అపో 16 : 31) "మరి ఎవని వలనను రక్షణకలుగదు. ఈ నామముననే (క్రీస్తు) మనము రక్షణపొందవలెను. గాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణపొందలేము" (అపో 4 : 12) క్రీస్తు యొక్క సిలువ మరణం వలన సిద్ధపర్చిన రక్షణ స్వీకరిస్తేనే తప్ప పరలోకం వెళ్ళలేము. రక్షణ పొందుటకు గల సులువైన మార్గము (రోమా 10: 9) లో ఉన్నది. "ఏసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన ఎడల నీవు రక్షింపబడుదువు. నీవు పాపివనియు ఆయన నిన్ను రక్షించుననియు నీవు ఆయనను ఆవశ్యకముగా వేడుకొనుము. ఈ గొప్ప రక్షణను నీవు నిర్లక్ష్యము చేసిన ఎడల న్యాయ తీర్పు నుండి (నరకం) తప్పించుకోలేవు.

**ఆంధ్ర బాప్టిస్టు బైబిల్ కళాశాలలో సువార్త సేవకై సమర్పణ కలిగి ఆసక్తిగల యువకులకు ఒక్క సంవత్సరము ఉచిత బైబిల్ శిక్షణ తెలుగులో ఇవ్వబడును.**

**వివరములకు :**

**FELLOWSHIP TRACT LEAGUE**
P.O. BOX 164 • LEBANON, OH 45036
www.fellowshiptractleague.org © Tract 5430 (Telegu)
All tracts free as the Lord provides. Not to be sold.